

Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita



## Jagadguru Vani అనుగ్రహ భాషణం A Clean, Pure Mind Reflects God

## పరిశుద్ధమైన, స్వచ్ఛమైన మనస్సు దేవుణి ప్రతి రూపాన్ని ప్రతిబింబిస్తుంది.



భగవంతుడు సర్వజ్ఞుడు, ఆయనకు అన్నీ తెలుసు. ఆయన సర్వ వ్యాపి, అంతటా నిండి ఉంటాడు. ఆయన సృష్టి, వినాశనం, కాలమునకు మూలం. కారణానికి మరియు మార్పుకు అతీతుడు. ఆయన శాశ్వతుడు. ప్రహ్లాదుని వంటి గొప్ప భక్తులు ఆయనను అంతటా, అన్నింటా చూశారు. అటువంటి వ్యక్తి యొక్క మనస్సు నుండి భగవంతుడు కూడా తొలగిపోడు. భగవంతుడు భగవద్గీతలో ఇలా అంటాడు:

యో మాం పశయతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి .
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ..

ఎవడు నన్ను అంతటా చూస్తాడో, సర్వము నాలో చూస్తాడో, వాని నుండి నేను తొలగిపోను, వాడు నా నుండి తొలగిపోడు. కానీ ఈ రోజుల్లో కొందరు ఇలా అడుగుతున్నారు: "భగవంతుడు అంతటా ఉంటే, ఆయన మహిమ ప్రతిచోటా ఎందుకు ప్రతిబింబించదు?". దానికి శ్రీ శంకర భగవత్పాదాచార్యులు ఇలా సమాధానమిస్తున్నారు:

సదా సర్వగతోఽప్యాత్మా న సర్వత్రావభాసతే . బుద్ధావేవావభాసతే స్వచ్ఛేషు ప్రతిబింబవత్ ..

భగవంతుడు సర్వాంతర్యామి అయినప్పటికీ, ఆయన కృపను స్వచ్ఛమైన, పవిత్రమైన బుద్ధి కలిగినవారే అనుభవిస్తారు. 'స్వచ్ఛమైన' బుద్ధి అంటే వాసనలన్నీ (గత జన్మల పోకడలు మరియు ముద్రలు) తొలగిపోయి, కోరికలు నశించిన బుద్ధి అని అర్థం. గురువు యొక్క ఉపదేశం వలన వ్యక్తి యొక్క మనస్సు పవిత్రంగా, శుద్ధంగా మారుతుంది. అటువంటి వ్యక్తి మాత్రమే దేవుని కృపకు, దయకు పాత్రుడు కాగలడు.

ఉదాహరణకు, ఒక వ్యక్తి తన ముఖ ప్రతిబింబాన్ని అద్దంలో మాత్రమే చూడగలడు, చెక్కలో లేదా గోడలో కాదు. అద్దం ఎంత శుభ్రంగా, స్పష్టంగా ఉంటే ప్రతిబింబం కూడా అదే విధంగా ఉంటుంది. పరమాత్మ కూడా అంతే. ఆయన ఉనికి మరియు దయ ఒక వ్యక్తి యొక్క మనస్సు యొక్క ప్రశాంతత స్థాయికి అనుగుణంగా ఉంటాయి.

యథా హి శ్లోకే తుల్యేఽపి ముఖసంస్థానే న కాష్ఠకుడ్యాదౌ ముఖం ఆవిర్భవతి, ఆదర్శాదౌ తు స్వచ్ఛే స్వచ్ఛతరే చ తారతమ్యేన ఆవిర్భవతి ; తద్వత్ ..

అందరూ దీనిని బాగా అర్థం చేసుకుని, సాధన ద్వారా తమ మనస్సులను పవిత్రం చేసుకుని, ఆత్మ సాక్షాత్కారం వైపుకు పురోగమించాలని కోరుకుంటూ, ఆశీస్సులు అందజేస్తున్నాను.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

**||आत्मबोध:||** ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

**एवमात्मारणौ ध्यान-मथने सततं कृते ।**
**उदितावगतिर्ज्वाला सर्वाज्ञानेन्धनं दहेत् ॥ ४२ ॥**

**ఏవమాత్మారణౌ ధ్యాన-మథనే సతతం కృతే .**
**ఉదితావగతిర్జ్వాలా సర్వాజ్ఞానేంధనం దహేత్ .. 42 ..**

ఇట్లు ఆత్మ అను అరణి యందు, ధ్యానము అను మథనమును నిరంతరమును గావించినప్పుడు దాని నుండి జ్ఞానాగ్ని పుడుతుంది, అది తన మహోజ్వాలలతో మనలోని అజ్ఞానమనే ఇంధనాన్ని కాల్చివేస్తుంది.



**अरुणेनेव बोधेन पूर्वं सन्तमसे हृते ।**
**तत आविर्भवेदात्मा स्वयमेवांशुमानिव ॥ ४३ ॥**

**అరుణేనేవ బోధేన పూర్వం సంతమసే హృతే .**
**తత ఆవిర్భవేదాత్మా స్వయమేవాంశుమానివ .. 43 ..**

అరుణోదయమున చిమ్మ చీకటి పోగా, పిదప సూర్యుడు ఉదయించినట్లు, జ్ఞానము చేత అజ్ఞానము అనే చీకటి నశించి ఆత్మ సాక్షాత్కారము కలుగును.

(Jagadguru shankaracharya His Holiness Sri Mahasannidhanam Sri Bharati tirtha Mahaswamigal's Kallidaikurichi: MAY 5-7, 2012 Vijaya Yatra).

**आत्मा तु सततं प्राप्तो- ऽप्यप्राप्तवदविद्यया ।**
**तन्नाशे प्राप्तवद्भाति स्वकण्ठाभरणं यथा ॥ ४४ ॥**

**ఆత్మా తు సతతం ప్రాప్తో- ఽప్యప్రాప్తవదవిద్యయా .**
**తన్నాశే ప్రాప్తవద్భాతి స్వకంఠాభరణం యథా .. 44 ..**

ఆత్మ నిత్య సత్యం, నిత్య ప్రాప్తం. అయినప్పటికీ, అజ్ఞానం కారణంగా అది తెలియబడదు. అజ్ఞానం నశించినప్పుడు మాత్రమే ఆత్మ గోచరమౌతుంది. ఇది మెడలో పోగొట్టుకున్న ఆభరణం లాంటిది.

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī అపరోక్షానుభూతి

**इत्यात्मदेहभानेन प्रपञ्चस्यैव सत्यता ।**
**यथोक्ता तर्कशास्त्रेण ततः किं पुरुषार्थता ॥ ४१॥**

**ఇత్యాత్మదేహభానేన ప్రపంచస్యైవ సత్యతా .**
**యథోక్తా తర్కశాస్త్రేణ తతః కిం పురుషార్థతా .. 41..**

ఆ విధంగా ఆత్మ మరియు శరీరం మధ్య వ్యత్యాసాన్ని ఉచ్చరించడం ద్వారా, తర్కశాస్త్రం యొక్క పద్ధతిలో, దృశ్య ప్రపంచం యొక్క వాస్తవికతను (పరోక్షంగా) నొక్కి చెప్పినట్లు అయింది. దాని ద్వారా మానవ జీవితానికి ఏమి ప్రయోజనం చేకూరుతుంది?

**इत्यात्मदेहभेदेन देहात्मत्वं निवारितम् ।**
**इदानीं देहभेदस्य ह्यसत्त्वं स्फुटमुच्यते ॥ ४२॥**

**ఇత్యాత్మదేహభేదేన దేహాత్మత్వం నివారితం .**
**ఇదానీం దేహభేదస్య హ్యసత్త్వం స్ఫుటముచ్యతే .. 42..**



ఇంత వరకు దేహాదులకంటే ఆత్మ వేరని పరిశోధన చేయవలెను. అటుపిమ్మట ఆత్మ కంటే అనాత్మ వేరు లేదని విచారించవలయును. ఇదియే బ్రహ్మ విచారమునకు లక్షణము. ఇప్పుడు ఈ రెండింటి మధ్య భేదం యొక్క అసత్యత స్పష్టంగా చెప్పబడింది.

(Jagadguru shankaracharya His Holiness Sri Mahasannidhanam Sri Bharati tirtha Mahaswamigal and Jagadguru shankaracharya His Holiness Sri Sannidhanam Sri Vidhushekara Bharati Mahaswamigal Hebbasura: March 13-14, 2017 Vijaya Yatra).

(Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## శ్రీ గురు స్తోత్రం (గురు వందనం) Jan. 2026



गुरुरादिरनादिश्च गुरुः परमदैवतम् ।

गुरोः परतरं नास्ति तस्मै श्रीगुरवे नमः ॥ १३॥

గురురాదిరనాదిశ్చ గురుః పరమదైవతమ్ ।
గురోః పరతరం నాస్తి తస్మై శ్రీగురవే నమః ॥ 13 ॥

గురువే ఆది, అనాది.  గురువే పర బ్రహ్మము. గురువును మించిన వారు ఎవ్వరూ లేరు. అటువంటి గురువునకు వందనములు.

त्वमेव माता च पिता त्वमेव । त्वमेव बन्धुश्च सखा त्वमेव

त्वमेव विद्या द्रविणं त्वमेव । त्वमेव सर्वं मम देवदेव ॥ १४॥

త్వమేవ మాతా చ పితా త్వమేవ
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ ।
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవ దేవ ॥ 14 ॥

దేవుళ్ళకు దేవుడైన ఓ  గురు దేవా నీవే పరమాత్మవు, నీవే నా  తల్లి, తండ్రి, బంధువు, స్నేహితుడు, జ్ఞానము మరియు సంపద. అన్నీ నీవే. నీవే నా సర్వస్వం.

॥ इति श्रीगुरुस्तोत्रम् ॥ END

Our mail ID : info@voiceofjagadguru.com


Voice of Jagadguru
advaitam paramanandam
an e-magazine on advaita


# శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: Multifaceted of a Jeevan Mukta**

జగద్గురువులు శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......




సైన్యంలో పనిచేసిన ఒక వ్యక్తి జగద్గురువుల దర్శనం కోసం శృంగేరికి వచ్చాడు. అతను తీవ్ర నిరాశతో బాధపడుతున్నాడు. యుద్ధంలో వందలాది మంది చనిపోవడానికి తాను కారణమని భావిస్తూ తనలో తాను కృంగిపోతున్నాడు. సంప్రదాయ హిందూ కుటుంబానికి చెందిన అతను శ్రీ లక్ష్మీ నృసింహ కరావలంబ స్తోత్రము పఠనం ద్వారా నేర్చుకున్నాడు.

శ్రీ గురు చరణుల సన్నిధిలోకి ప్రవేశించినప్పుడు, అతను బిగ్గరగా శ్రీ నృసింహ స్తోత్రాన్ని జపిస్తూ శరణుజొచ్చినాడు. కరుణతో శ్రీ గురువులు అతనితో మాట్లాడినారు. ప్రతిస్పందనగా అతను విలపిస్తూ, ఆవేదనతో "స్వామీజీ, నేను యుద్ధంలో చాలా మందిని కిరాతకంగా చంపాను. నేను క్షమించరాని పాపం చేసాను. నాకు చనిపోవాలని వున్నది. నా చర్యలకు ఏదైనా ప్రాయశ్చిత్తం ఉన్నదా? " అని అతను భావోద్వేగముతో పలికినాడు.

ఊహించని రీతిలో శ్రీ గురుచరణులు తమ రెండు చేతులను ఆ వ్యక్తి తలపై ఉంచి "మీరు బాగానే ఉంటారు, చింతించకండి" అని అనుగ్రహించినారు. ఊహించని ఆశీర్వాదం లభించినందుకు ఆ మనిషి ఎంతగానో సంతోషించి, మనశ్శాంతితో వెళ్ళిపోయాడు. శ్రీ గురుభ్యోనమః.

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

Our mail ID : info@voiceofjagadguru.com

## THE MAHIMA OF SANDHYAVANDANAM - సంధ్యావందనము యొక్క మహిమ-2

### సంధ్యా వందనము యొక్క భాషా విషయంలో మా సందేహాలు



గత సంచికలో సంధ్యావందనం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు ప్రజలలో రకరకాలుగా కొన్ని సందేహాలు వస్తున్నాయి. అవేంటో చూద్దాం. సంస్కృతం మనకు రాదు, అది చాలా కష్టం కాబట్టి, మనం దానిని నేర్చుకోలేము మరియు మనం ఏమి ఆచరిస్తున్నామో దాని అర్థం తెలియదు. అంతేకాకుండా సంధ్యావందనం ఏ ప్రాంతీయ భాషలలోనూ లేదు, ఇది సంస్కృతంలో మాత్రమే ఉంది, అది కూడా ఉచ్చరించడానికి చాలా కష్టం. దేవుడిని ప్రార్థించడం మన కర్తవ్యం, దాని కోసం మనకు చాలా కష్టమైన మరియు దాదాపు ఒక వింత భాషతో ఎందుకు చేయాలి? మన మాతృభాషలో ఎందుకు చేయకూడదు? సంస్కృతం నేర్చుకోవడం చాలా కష్టమైన పని, ఎందుకంటే మనం అందులో గడిపే సమయంలో చాలా పనులు చేయవచ్చు. భగవంతునికి అన్ని భాషలు తెలుసు.

సంధ్యావందనం ఏదైనా ఒక ప్రత్యేక భాషలో మాత్రమే చేయాలని, వేరే భాషలో చేయకూడదని నియమం ఉందా? భగవంతుడికి అన్ని భాషలు తెలుసుకదా. మనం మన మాతృభాషలో ఎందుకు చేయకూడదు? మన శ్రద్ధ మాత్రమే ముఖ్యం. దానికంటే ముఖ్యమైనది ఏదీ లేదు. మన భావాలను వ్యక్తం చేయడానికి పదాలు మాత్రమే ఉపయోగిస్తాము. దీని కోసం సంస్కృతం ఎందుకు అవసరం, బదులుగా మనం మన మాతృభాషను ఉపయోగించవచ్చు లేదా నిశ్శబ్దంగా ఉండి మౌనంతో ఆయనను ప్రార్థించవచ్చు. మనం అనవసరంగా మనల్ని మనం ఎందుకు కష్టపెట్టుకోవాలి? పై సందేహాలకు సమాధానం.

ఒక కోణంలో మనం పై సందేహాలను చూస్తే, అవి అన్నీ సరైనవే అనిపిస్తాయి. కానీ మనం సందేహాలకు నిజమైన సమాధానం చూడాలి. సంస్కృతం మనకు కొత్త లేదా వింత భాష కాదు. ఇంగ్లీష్ మన మాతృ భాష కాదు మరియు మన తండ్రి భాష కాదు. మన పని చేయడానికి మన జీవనశైలిని మెరుగుపరచుకోవడానికి వివిధ భాషలను కష్టంతో నేర్చుకుంటాము. అప్పుడు సంధ్య యొక్క అర్థం తెలుసుకోవడానికి ఎందుకు ప్రయత్నించకూడదు, దీనికి అరగంట మాత్రమే పడుతుంది. కానీ దీని నుండి వచ్చే ఫలితం అనంతం. సంధ్య యొక్క సరైన అర్థం తెలుసుకోలేకపోతే అలాంటి విషయాలు గురించి అసలు చెప్పకూడదు. మన సోమరితనం మరియు దానిని నమ్మకపోవడం వల్ల ఇలా ఆలోచిస్తున్నాము. (ఇంకా వుంది)

Our mail ID : info@voiceofjagadguru.com

## నమామి భగవత్పాదం - 14వ అధ్యాయము. శృంగేరిలో శ్రీ శంకరులు

జగద్గురువులైన ఆది శంకర భగవత్పాదులు శృంగగిరికి (శృంగేరికి) బయలుదేరినారు. ఏ క్షేత్రము పరమ పవిత్రమై, సర్వ పాపాలను నశింపజేస్తూ, సర్వ మంగళకరమైనదో, ఏ ప్రదేశములో తుంగభద్రా నది పావనం చేస్తున్నదో, అట్టి మహా పుణ్య స్థలమైన శృంగేరి క్షేత్రానికి శ్రీ శంకరులు చేరినారు.




అక్కడ ఋష్యశృంగ మహర్షి చాలా కాలం పాటు తపస్సు చేసినారు. ఆ ప్రదేశంలో ఎందరో మునులు, యోగులు తపః మాచరించి, యజ్ఞ యాగాదులు, దాన ధర్మములు చేసేవారు, ఆతిథ్యమిచ్చే వారు, వేద యాగాలను క్రమం తప్పకుండా చేసేవారు. అక్కడ, ఆచార్యులవారు విద్వాంసులకు మరియు పండితులకు తన భాష్యాలను, జీవేశ్వరైక్య తత్త్వాన్ని, బ్రహ్మ సూత్ర భాస్యాన్ని, ఉపనిషద్భాష్యాన్ని, గీత భాష్యం మొదలైన మహోన్నత గ్రంధాలను గురించి వ్యాఖ్యానిస్తూ, శిష్యులచే పఠింపజేయసాగారు మరియు ప్రజలను వారి మూఢనమ్మకాల నుండి విడిపించారు. శృంగేరిలో శ్రీ శంకరులు ఇంద్రలోకమును మించిన మనోహరమైన ఒక దేవాలయాన్ని, ప్రాసాదాన్ని నిర్మించి, అందులో దివ్యమైన ఆ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ఆమె ఆరాధన రూపాలను నెలకొల్పాడు. మండన మిశ్రుని భవనంలో ఆమెకు ఇచ్చిన హామీని గుర్తుచేసుకుని, ఆచార్యులవారు శారదా మాతగా శృంగేరిలో నివసించమని ఆ తల్లిని ప్రార్థించారు. ఆమె ఇప్పటికీ భక్తుల ప్రార్థనలను మన్నిస్తూ అక్కడ కొలువై ఉన్నది. ఆ పీఠానికి తమ శిష్యులలో ముఖ్యుడైన శ్రీ సురేశ్వరాచార్యులను అధిపతిగా చేసి, అద్వైతమతాన్ని స్థాపించినారు.

యా శారదాంబేత్యభిధాం వహంతీ కృతాం ప్రతిజ్ఞాం ప్రతిపాలయంతీ .

అద్యాపి శృంగేరిపురే వసంతీ ప్రద్యోతతేఽభీష్టవరాన్ దిశంతీ ..

శృంగేరిలో గిరి అనే కొత్త శిష్యుడు ఆచార్యుల వద్దకు చేరాడు. అతను వినయ విధేయతలతో, భక్తితో గురువు సేవలో పేరుగాంచాడు. గురువు యొక్క అవసరాలను ముందుగా ఊహించి వాటిని నెరవేర్చేవాడు; అతను ఎప్పుడూ అగౌరవంగా ప్రవర్తించలేదు; గురువు ఎదుట బద్ధకంగా కూర్చోడు, ఆయన సమక్షంలో ఎక్కువగా మాట్లాడడు, ఎల్లప్పుడూ ఆచార్యుల వెంటే నడుస్తాడు, ఎప్పుడూ తన వీపు చూపించేవాడు కాదు. ఇతరులు అతన్ని తెలివితక్కువ వ్యక్తిగా భావించి అతని పట్ల ఉదాసీనంగా ఉండేవారు. ఆచార్యులవారు అతని హృదయాన్ని ఎరిగి, అతని గొప్పతనాన్ని ఇతరులకు తెలియజేయడానికి ఎదురు చూడ సాగినారు. ఒకరోజు, గిరి ఉదయకాలపు తరగతికి ఆలస్యంగా వచ్చాడు. మిగిలినవారు అసహనంగా ఉన్నారు మరియు గిరి లేకుండానే తరగతిని ప్రారంభించాలని ఆచార్యులను కోరారు. ఆచార్యులవారు గిరిపై ఉన్న ప్రేమతో అతనిలోని అతీంద్రియ శక్తిని మేల్కొల్పారు. గిరి నృత్యం చేస్తూ, తోటక అనే ఛందస్సులో గొప్ప స్తుతిని పలుకుతూ తరగతికి వచ్చాడు. గురువు పట్ల భక్తి అనేది ఒక వ్యక్తి ఆధ్యాత్మిక లీనత యొక్క

ఉన్నత స్థితికి ఎదగడానికి సహాయపడే నిచ్చెనలో ఒక సహాయం. గిరిని ఒకప్పుడు మూర్ఖుడిగా భావించినప్పటికీ, జ్ఞానం మరియు కవితా నైపుణ్యంతో నిండిన స్తుతిని రచించడానికి ఆచార్యుల కృప కారణమైంది. ఈ కవిత తోటక వృత్తంలో ఉండటం వలన, ఆచార్యుల వారు  అతన్ని తోటకాచార్యులు అని పిలిచారు. ఈ కవిత సంక్షిప్తమైనది అయినప్పటికీ అత్యంత అందంగా మరియు బాగా సమర్థించబడినది, ఇది వేదాంత అధ్యయనానికి ఒక పరిచయం మరియు దీనిని తోటకాష్టకం అని పిలుస్తారు.

ఆచార్యుల వారు శృంగేరిలో తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని కొనసాగించారు. వారి నలుగురు ప్రధాన శిష్యులను వేదాంత తత్త్వాలను ప్రబోధించే  గ్రంథాలను  రాయమని కోరినారు. సురేశ్వరుడు నైష్కర్మ్య సిద్ధిని రచించాడు, ఇది ఆచార్యుల వారి బృహదారణ్యక మరియు తైత్తిరీయ ఉపనిషత్తులపై (వార్తిక) రెండు భాష్యాలపై వివరణ. పద్మపాదుడు ఆచార్యుల వారి బ్రహ్మ సూత్ర భాష్యాలపై తన ప్రఖ్యాత రచనను రచించాడు, ఆనంద గిరి (తోటక) మరియు ఇతర శిష్యులు ఆధ్యాత్మిక భావాలతో నిండిన ఇతర రచనలను, స్తోత్రములను రూపొందించారు..
(తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

"Namami Bhagavatpadam' - **Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**

Our Website link : https://voiceofjagadguru.com/voj/

Telegram Channel :  https://t.me/voiceofjagadguru

Instagram Channel :

https://www.instagram.com/stories/voice_of_jagadguru_voj/3601249542534134684?igsh=MW90YW13N2c5b2hqaA==

WhatsApp Community Channel: https://chat.whatsapp.com/Ly4wlaTu8Kc3sjjEYU8KGu

YouTube Channel : https://youtube.com/@jagad-guru-channel?si=brkLFqiz8sZJ6UIl

Facebook link : https://www.facebook.com/share/1Du5xkve4e/

For free e magazines : Our Mail ID : Info@voiceofjagadguru.com

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—-------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |



Our mail ID : info@voiceofjagadguru.com